A–BRL–M–L–UFMB

TELUGU
Paper—II
(Literature)

Time Allowed : Three Hours | *Maximum Marks : 250*

QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

Please read each of the following instructions carefully before attempting questions.

There are **EIGHT** questions divided in **Two Sections.**

Candidate has to attempt **FIVE** questions in all.

Question **no. 1** and **5** are compulsory and out of the remaining, **THREE** are to be attempted choosing at least **ONE** from each section.

The number of marks carried by a question / part is indicated against it.

Answers must be written in **TELUGU.**

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in chronological order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the answer book must be clearly struck off.

SECTION—A

Q.1. ఈ క్రింది పద్య భాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి :— **5×10=50**

Q.1(a) క్రింది పద్యాన్ని సౌందర్య కళాదృష్టితో వివేచించండి :— 10

అతిరుచిరాగతుం డయిన యాతనికిన్ హృదయ ప్రమోద మా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులానిలాప ప
ర్జిత కుసుమాక్షతావళులు సేసలు వెట్టినయట్టిరైరి సం
పత దళినీ నినాద మృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్.

Q.1(b) క్రింది పద్యంలోని నిర్మాణ, అలంకార ధ్వని విశేషాలను పరిశీలించండి :— 10

వెరవున లాపునం గృషికి వేయి విధంబుల మేలొనర్చినం
దొరకొనునే ఫలంబు? తఱితోఁడగు పర్వము లేకయున్న; నె
ప్పరుసున లెస్స సేసినను బొరుషముల్ ఫలియించుటెల్ల వా
దీరణమునం బ్రసన్నమగు దైవముచేతన చూవె ఫల్గుణా!

Optional Province · optionalprovince.com

Q.1(c) క్రింది పద్యాన్ని సామాజిక దృష్టితో అనుశీలించండి :— 10

మరిచ ధూళిపాళి పరిచితంబులు పూణి
బంధాశ్మ లవణ పాణింధమములు
బహుల సిద్ధార్థ జంబాల సారంబులు
పటురామఠామోద భావితములు
తంత్రీణీక రసోపదేశ ధూర్ధరములు
జంబీర నీరాభి చుంబితములు
హైయంగవీన ధారాభిషిక్తంబులు
లలిత కుస్తుంబరూల్లంఘితములు
శాకపాక రసావళీ సాధ్వవములు
భక్ష్య భోజ్య లేహ్యంబులు పానకములు
మున్నుగాఁగల యోగిరంబులు సమృద్ధి
వెలయఁ గొనివచ్చె నొండొండ వివిధములను;

Q.1(d) క్రింది పద్యంలో కవి వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి :— 10

దివిజ సుతయైన శారదా దేవి పూజ
కుపకరించు కార్యం బిది యెప్పు ననుచు;
నధిక మోదంబుతో నతఁడా దరించి
సంతతంబు తదేక నిష్ఠత దలిర్ప
సమధిక మధు మద గరిమా
సమ చంచల చంచరీక సంచయ సంచా
ర మనోరమ సుమనో రమ
నమరఁగ నా పూవు దోఁట సనిశముఁ బెంచెన్.

Q.1(e) క్రింది పద్యంలో అలంకార వైచిత్రిని ప్రస్తావించండి :— 10

ఆడించెదవు బొమ్మలాటవాఁడును బోలె
సర్వచరాచర జంతువులను
కనుకట్టు గట్టెదు గారడీఁడును బోలె
మిథ్యా ప్రపంచంబు తథ్యముగను
వేర్వేఱుదోఁతువు వేషదారియుఁ బోలె
బహు విధ దేవతా భద్ర కళలఁ

Optional Province · optionalprovince.com

దెలివి మాన్పుదువు జక్కులవాని చందాన
బ్రజల సంపద్రంగవల్లిఁ జేర్చి
యిట్టివే కద నీ విద్య లెన్ని యైన
నింక నేయట ఘనుఁడపో యెఱుఁగరాదు
చిత్ర చిత్ర ప్రభావ! దాక్షిణ్యభావ!
హతవిమతజీవ! శ్రీకాకుళాంధ్రదేవ!

Q. 2 (a) రాచరిక వ్యవస్థకు ప్రతినిధి దుష్యంతుడు - చర్చించండి. 25

Q. 2 (b) తిక్కన తీర్చిన రాయబార సంవాద శైలిపై అభిప్రాయాలను వివరించండి. 25

Q. 3 (a) గుణనిధి కథ మూలంగా ఆనాటి సామాజిక భూమికను విశ్లేషించి నేటికీ ఉపకరించే సందేశాన్ని గుర్తించండి. 25

Q. 3 (b) శృంగార, పుణ్య వస్తు వర్ణనా కర్ణనీయం కళాపూర్ణోదయం - పరిశీలించండి. 25

Q. 4 (a) ఆంధ్ర వాయక శతకంలో కవి పాటించిన వస్తుధ్వనిని గురించి వివరించండి. 25

Q. 4 (b) రామాయణ రచనలో మొల్ల చేపట్టిన నూతన కల్పనలను అనుశీలించండి. 25

SECTION—B

Q. 5 క్రింది కవితా భాగాలను సూచించిన రీతిలో విశ్లేషించండి :— **5×10=50**

Q. 5 (a) క్రింది కవితా పంక్తులను మనస్తత్వ దృష్టితో పరిశీలించండి :— 10

నవవికస్వర దివ్య సౌందర్యమూర్తి
విశ్వసుందరి పరమ పవిత్రమూర్తి
యుదయలక్ష్మి యవతరించె; నెదురుపోయి
స్వాగతం బిమ్ము గీతికా ప్రసవ మొసఁగి
అవిరళ స్వేచ్ఛ వెన్కముందరయ బోక
వారిదమ్ములు చిత్ర కాశ్మీర రుచులఁ
బూని విహరించు బశ్చిమ భూధరమున:
రజని రానున్నదంచుఁ దెల్పంగ రాదె?
శ్యామలాంబర పరిణాహ సరసిలోనఁ
బ్రణయలీలా విహార విలాసినులగు
తారకలఁ గాంచుమా! నీ హృదయమునందు
భావ నక్షత్ర కాంతులు పర్యునేమె!

Optional Province · optionalprovince.com

Q. 5 (b) క్రింది పద్యాన్ని సామాజిక దృష్టితో వ్యాఖ్యానించండి :— 10

ముప్పు ఘటించి వీని కులమున్ గలిమిన్ గబళించి దేహమున్
బిప్పి యొనర్చు నీ భరత వీరుని పాదము కందకుండఁగా
జెప్పులు గుట్టి జీవనము సేయును గాని నిరాకరింపలే
దెప్పుడు నప్పువడ్డది సుమీ భరతాపని వీని పేవకున్.

Q. 5 (c) క్రింది కవితా పంక్తులలో కనిపించే ప్రతీకాత్మకతను వ్యాఖ్యానించండి :— 10

పతితులార!
భ్రష్టులార!
దగాపడిన తమ్ములార!
మీకోసం కలం పట్టి,
ఆకాశపు దారులంట
అడావుడిగ వెళిపోయే,
అరుచుకుంటు వెళిపోయే
జగన్నాథుని రథచక్రాల్,
రథ చక్ర ప్రళయ ఘోష
భూమార్గం పట్టిస్తాను!
భూకంపం పుట్టిస్తాను!
నట ధూర్జటి
నిటాలాక్షి పగిలిందట!
నిటాలాగ్ని రగిలిందట!
నిటాలాగ్ని!
నిటాలార్చి!
నిటాలాక్షి పటాలుమని
ప్రపంచాన్ని భయపెట్టింది!

Q. 5 (d) క్రింది పద్యంలో చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యాన్ని గుర్తించండి :— 10

ఇంతకుమించి యాపద లిఁకేమని కల్గు, రథంబు చేతఁ ద్రొ
క్కింతురటయ్య భూప్రజల, నెంతగనున్న సిరుల్ భుజింత్రు పా
లింతురు, రాజులైన వదలింతురు, తప్పులు కల్గినన్ విచా
రింతురు కాక, చంపుట సరే ప్రజ నిట్టు లకారణంబుగన్?

Optional Province · optionalprovince.com

Q. 5 (c) క్రింది కవితా పంక్తులను కళా సౌందర్య దృష్టితో పరిశీలించండి :— 10

కోకిలాది శకుంతముల
కాకలీ స్వరములు తప్ప
వేరు గొంతుకలు పల్కిన
తీరు కానిపించదచట
గువ్వల మువ్వపు వ్రేళుల
కొపల తాకిడులను తప్ప
అచట చిగురు కొమ్మలు అ
న్య స్పర్శ నెరుంగ లేదు.

Q. 6 (a) సంప్రదాయ సమాజంలో ఆధునికతను సంతరించుకున్న ఆణిముత్యాలు గురజాడ కథలు - చర్చించండి. 25

Q. 6 (b) శారద లేఖలు స్త్రీ చైతన్యానికి మూలాలు - వివరించండి. 25

Q. 7 (a) శ్రీశ్రీ ఆశించిన సమాజాన్ని కవితల ఆధారంగా చిత్రీకరించండి. 25

Q. 7 (b) కృష్ణపక్షంలో విషాద సౌందర్య నైరాశ్యాల అన్వేషణను పరిశీలించండి. 25

Q. 8 (a) అల్ప జీవి స్వగతం - ఆత్మ న్యూనతా భావ వ్యక్తీకరణను విశ్లేషించండి. 25

Q. 8 (b) ఎన్.జి.ఓ. నాటకంలోని పాత్రల మానసిక చిత్రణను అనుశీలించండి. 25

Optional Province · optionalprovince.com